# Andhra Jyothi

## 516 ట్రైబల్ గురుకుల టీచర్ పోస్టుల భర్తీ

- త్వరలో టీఎస్‌పీఎస్సీ ద్వారా నోటిఫికేషన్

హైదరాబాద్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో 516 టీచింగ్ పోస్టుల భర్తీకి అనుమతిస్తూ సోమవారం ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఇందులో 16 ప్రిన్సిపాల్ పోస్టులు, టీజీటీ 350, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు 50, ఆర్ట్(పురుషులు) 18, మ్యూజిక్(మహిళలు) 32, స్టాఫ్ నర్స్ 50 పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ త్వరలో నోటిఫికేషన్ జారీ చేయనుంది. సర్వీస్ రూల్స్, రోస్టర్ పాయింట్ల వివరాలను టీఎస్‌పీఎస్సీకి పంపించాలని ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి శివశంకర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా, వివిధ గురుకుల విద్యాసంస్థల సొసైటీల పరిధిలోని 5వేల టీచింగ్ పోస్టులకు గురుపూజోత్సవం సందర్భంగా సెప్టెంబరు 5న నోటిఫికేషన్ జారీకి టీఎస్‌పీఎస్సీ ఏర్పాట్లు చేసింది. కానీ ఉద్యోగ ఖాళీల వివరాలు అందకపోవటంతో ఇంతవరకు నోటిఫికేషన్ జారీకాలేదు. తాజాగా 516 పోస్టులకు ప్రభుత్వం అనుమతివ్వటంతో వివిధ రకాల గురుకుల విద్యాసంస్థల ఖాళీలన్నింటికీ టీఎస్‌పీఎస్సీ త్వరలో నోటిఫికేషన్ జారీచేయనుంది.